

రోడ్లను కమ్మేసిన చెట్లకొమ్మలు



కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ పరిధిలోని గోపాల్‌నగర్ కాలనీలో రోడ్ల పక్కన పెరిగిన చెట్ల కొమ్మలతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. చెట్ల కొమ్మలను తొలగించకపోవడంతో కింది వరకు చెట్ల కొమ్మలు వేలాడుతూ ఎదురుగా వచ్చే వాహనాలు సరిగా కనిపించడం లేదు. దీంతో ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి రోడ్లను కమ్మేస్తున్న చెట్ల కొమ్మలను తొలగించాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు. – కేపీహెచ్‌బీకాలనీ

జ్వరపీడితులు 5,602 మంది





ఇంటింటా జ్వర సర్వే చేస్తున్న ఆరోగ్య సిబ్బంది

212 మందికి డెంగీ, ఇద్దరికి టైఫాయిడ్, మలేరియా

- సీజనల్ వ్యాధులను ఎదుర్కొనేందుకు వైద్యారోగ్యశాఖ ఫీవర్ సర్వే
- దోమలు, అపరిశుభ్ర నీరు, ఆహారంపై ప్రజల్లో అవగాహన
- జ్వర పీడితులకు ఇంటి వద్దనే మందుల అందజేత

సాక్షి, సిటీబ్యూరో: సీజనల్ వ్యాధులను ఎదుర్కొనేందుకు జిల్లా వైద్యఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. ఇంటింటా జ్వర సర్వే చేపట్టి జ్వర పీడితులు, అనారోగ్యం బారినపడ్డ వారిని గుర్తించి వైద్యసేవలు అందజేస్తోంది. సీజనల్ వ్యాధులు విజృంభించకుండా రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ సూచనల మేరకు మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా వైద్యారోగ్యశాఖ ఈ సర్వే నిర్వహిస్తోంది. జిల్లాలో ఇదివరకు డెంగీ, వైరల్ ఫీవర్ వంటి వ్యాధులు ప్రబలిన ఏరియాలు, మురికివాడలు, బస్తీలతోపాటు హైరిస్క్ ప్రాంతాలుగా గుర్తించిన పట్టణ, గ్రామాల్లో ఆశా, ఎఎన్ఎంలు, మండల వైద్యాధికారులు, ఆరోగ్య కార్యకర్తలు సర్వే నిర్వహిస్తున్నారు. ఆశా, ఏఎన్ఎంల బృందం ప్రతిరోజు దాదాపు 50 ఇళ్లు తిరిగి అనారోగ్యంతో ఉన్నవారి వివరాలను సేకరిస్తోంది. వెంటనే సంబంధిత పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీ, బస్తీ, పల్లె దవాఖానాల వైద్యాధికారులకు సమాచారాన్ని అందజేస్తోంది. ఈ మేరకు సంబంధిత రోగి వద్దకు వైద్యాధికారులు వెళ్లి అవసరమైన మందులు అందజేస్తున్నారు. వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్నవారిని ఆసుపత్రులకు రెఫర్ చేస్తున్నారు.

ప్రజల్లో అవగాహన కల్పిస్తూ...

మేడ్చల్–మల్కాజిరిగి జిల్లాలోని 15 మండలాల పరిధిలో ఈ నెల 5 నుంచి మంగళవారం నాటికి 2,30,012 ఇళ్లను సర్వే చేశారు. ఇందులో 8,05,044 మంది నుంచి వివరాలు సేకరించగా, 5,602 మంది జ్వరంతో బాధపడుతున్నట్లు గుర్తించి మందులు అందజేశారు. ఇందులో 212 డెంగీ, రెండు టైఫాయిడ్, మలేరియా కేసులు నమోదయ్యాయి. వారికి వైద్యసేవలను సంబంధిత పీహెచ్‌సీల వైద్యులు అందిస్తున్నారు. సర్వే నిర్వహిస్తూనే వ్యాధుల కారకాలైన దోమలు, అపరిశుభ్రత, ఆహారం, పరిసరాల పరిశుభ్రత, నీటి శుభ్రతపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. అపరిశుభ్రత ఎక్కువగా ఉన్న గ్రామాలు, బస్తీలు, పురపాలికల్లోని ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. దోమల నియంత్రణకు ఫాగింగ్ చేయాలని సిబ్బందికి సూచనలు చేస్తున్నారు.

ఇంటింటికి మందులు అందజేస్తున్నాం



సీజనల్ వ్యాధులు బారిన పడ్డవారిని గుర్తించేందుకు మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో ఇంటింటా ఫీవర్ సర్వే నిర్వహిస్తున్నాం. జ్వరాలతో బాధపడేవారిని పీహెచ్‌సీలు, యూపీ హెచ్‌సీలు, బస్తీ, పల్లె దవాఖానాల వైద్యులు పరీక్షించి మందులు అందజేస్తున్నారు. – డాక్టర్ రఘునాథ్‌స్వామి, డీఎంహెచ్‌ఓ, మేడ్చల్–మల్కాజిగిరి

క్రీడలు ఐకమత్యాన్ని పెంపొందిస్తాయి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు

కేపీహెచ్‌బీకాలనీ: క్రీడలు ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని కేపీహెచ్‌బీ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జేఎన్‌టీయూహెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ క్రీడా మైదానంలో మంగళవారం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని అన్నారు. క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్న జేఎన్‌టీయూహెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్ బృందానికి ఆయన అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జేఎన్‌టీయూహెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్ నాయకులు రాహుల్‌నాయక్, చంద్రశేఖర్‌పటేల్, రంజిత్‌యాదవ్, ఆశ్రుత్, అనీష్‌గౌడ్, రోహిత్, కృష్ణ, శివ తదితరులు పాల్గొన్నారు.

ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలి



ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేస్తున్న కాంతారావు

కూకట్‌పల్లి: భారతదేశ 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 13 నుంచి 15 వరకు ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలని బీజేపీ అసెంబ్లీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు అన్నారు. హర్ ఘర్ తిరంగాపై అవగాహన కల్పిస్తూ మంగళవారం వివేకానందనగర్‌లోని ఆయన నివాసం వద్ద జాతీయ జెండాను పార్టీ శ్రేణుల సమక్షంలో ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉందన్నారు. కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు కేశవ్, కూకట్‌పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్‌రావు, సీనియర్ నాయకులు శ్రీనివాస్, మణిభూషణ్, డివిజన్ నర్సింగ్, బీజేపీ శ్రేణులు గోపి, పూజారాం, సుదర్శన్, వెంకటరమణ రెడ్డి, లాల్ బహదూర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న కార్పొరేటర్ మహేందర్, పంచశీల పాఠశాల విద్యార్థులు, నాయకులు

మూసాపేట: భారతీయ జనతా యువమోర్చా మూసాపేట డివిజన్ ఆధ్వర్యంలో మూసాపేట చౌరస్తా నుంచి జనతానగర్ నేతాజీ సుభాష్ చంద్ర బోస్ విగ్రహం వరకు మంగళవారం తిరంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్ హాజరై మాట్లాడారు. దేశం కోసం మనమందరం ముందుండాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో డాకయ్య, శైలేష్, ఐలయ్య యాదవ్, శేఖర్ గుప్తా, కిశోర్, డి. శ్రీనివాస్, రవి గౌడ్, మహిళా నాయకులు సద్గుణ, విజయ, శోభరాజన్, జానకి, రాజేశ్వరి, బాలమణి, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ సాయి, మూసాపేట డివిజన్ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, కార్తిక్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నేడు బ్యాగుల పంపిణీ

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్‌లోని ప్రభుత్వ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ఉదయం 8:30 గంటలకు బ్యాగులను పంపిణీ చేయనున్నారు. ఈ బ్యాగులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విద్యార్థులకు అందజేశారు. రాజీవ్‌గాంధీ నగర్, అల్లాపూర్ ఉర్దూ పాఠశాల, కేఎస్ నగర్ లోని పాఠశాలల విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేయనున్నారు.

సన్మానం

మోతీనగర్: మూసాపేట డివిజన్ భరత్‌నగర్‌లోని దేవాదాయ ధర్మాదాయ శాఖ హరిహర క్షేత్ర దేవాలయ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన నాగిరెడ్డిని మంగళవారం అల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకన్న సన్మానించారు. రాబోయే రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు.

వృద్ధులకు చీరల పంపిణీ



చీరలను అందజేస్తున్న సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రాణాప్రతాప్ తదితరులు

ఆల్విన్‌కాలనీ: సేవ్ ఏ లైఫ్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఆల్విన్ కాలనీలోని రాజేశ్వరి వృద్ధాశ్రమంలో వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. అన్నదానం చేశారు. అమెరికాలోని న్యూజెర్సీ వాస్తవ్యులు శరత్ సూరగన, సుభాషిణి సూరగన దంపతుల కుమార్తె నిఖిల శాన్వి జన్మదినం సందర్భంగా చీరలను అందజేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రాణాప్రతాప్, వసంత్‌నగర్ సొసైటీ డైరెక్టర్ నాగిరెడ్డి గంట, వృద్ధాశ్రమ నిర్వాహకురాలు రాజేశ్వరి పాల్గొన్నారు.

క్యూరింగ్ చేసి అందుబాటులోకి తేవాలి



సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్, కాలనీ వాసులు

ఆల్విన్‌కాలనీ: సీసీ రోడ్లకు క్యూరింగ్ చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ అన్నారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్‌లో రూ.40 లక్షల నిధులతో పూర్తైన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డుకు ఇరువైపులా అంచుల వద్ద మట్టి వేయాలని సూచించారు. సీసీ రోడ్డు నిర్మాణం చేయించినందుకు కార్పొరేటర్‌ను కాలనీ వాసులు సన్మానించారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్‌గౌడ్, పోశెట్టి గౌడ్, యాదగిరి, అగ్రవాసు, సంగమేష్, రవీందర్, అజామ్, బుజమ్మ, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు దుర్గమ్మ, ఎల్లమ్మ ఆలయాలకు భూమి పూజ

ఓల్డ్ బోయిన్‌పల్లి: ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ హస్మత్‌పేట చౌరస్తాలోని దుర్గమ్మ, ఎల్లమ్మ ఆలయాల నిర్మాణాలకు బుధవారం భూమి పూజ చేయనున్నట్లు టీపీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి మంగళవారం తెలిపారు. ఉదయం 9 గంటలకు జరిగే కార్యక్రమానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ తదితరులు హాజరవుతారని తెలిపారు.

ఉచిత శిక్షణ.. ఉద్యోగ అవకాశాలు

ఆల్విన్‌కాలనీ: టెక్ మహీంద్రా ఫౌండేషన్, నియోకర్సర్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు 3 నెలల ఉచిత శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తామని సంస్థ నిర్వాహకులు మంగళవారం తెలిపారు. కూకట్‌పల్లి ప్రశాంతి నగర్‌లోని సోని కాంప్లెక్స్‌లోని సంస్థ చిరునామాలో శిక్షణ ఉంటుందన్నారు. బ్యాంకింగ్ ఫైనాన్స్ సర్వీస్, ఇన్‌స్టూ ఎంఎస్ ఆఫీస్, టైపింగ్, స్పోకెన్ ఇంగ్లిష్, ఇంటర్వ్యూ స్కిల్ తదితర అంశాల్లో శిక్షణ ఇస్తామన్నారు. ఇంటర్, డిగ్రీ పూర్తై 18 నుంచి 28 సంవత్సరాలలోపు ఉన్న వారు అర్హులన్నారు. ఈ నెల 16లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆసక్తి గల వారు మరిన్ని వివరాలకు 7799594242, 9959976231 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

ఎఫ్ఆర్ఎస్‌బీ ఫెలోగా ప్రొ. రవికుమార్‌గుట్టి



రాయదుర్గం: హెచ్‌సీయూ ప్రొఫెసర్ రవికుమార్ గుట్టి రాయల్ సొసైటీ ఆఫ్ బయాలజీకి ఫెలోగా నియామకమయ్యారు. హెచ్‌సీయూలోని స్కూల్ ఆఫ్ లైఫ్ సైన్సెస్(ఎస్ఎల్ఎస్) బయోకెమిస్ట్రీ విభాగంలో ప్రొఫెసర్‌గా ఆయన పనిచేస్తున్నారు. రాయల్ సొసైటీ ఆఫ్ బయాలజీ అనేది జీవశాస్త్రం కోసం ఒకే ఏకీకృత స్వరం, ఇది ప్రభుత్వానికి సలలిస్తూ విధానాలను ప్రభావితం చేస్తుంది. విద్యా, వృత్తిపరమైన అభివృద్ధి చేస్తుందన్నారు. సభ్యులకు మద్దతు ఇవ్వడంతోపాటు జీవిత శాస్త్రాలలో ప్రజల ఆసక్తిని ప్రోత్సహిస్తుందన్నారు. యునైటెడ్ కింగ్‌డమ్‌లోని లండన్‌లో ఉన్న రాయల్ సొసైటీ ఆఫ్ బయాలజీ యొక్క ఫెలోషిప్ జీవశాస్త్ర పరిశోధన, బోధన లేదా జీవశాస్త్రంపై పట్టు ఉన్నవారికి అవకాశం కల్పిస్తారు. ఈ సందర్భంగా అందించే ఫెలోషిప్ అనేది ఆర్ఎస్‌బీ సభ్యత్వం యొక్క అత్యంత ప్రతిష్టాత్మకమైన గ్రేడ్, జీవశాస్త్రాల పురోగతికి విలక్షణమైన, గుర్తించదగిన సహకారాన్ని ప్రదర్శించిన దరఖాస్తుదారులకు సభ్యత్వ ఎన్నికల తర్వాత ఇవ్వబడుతుంది.ఈ సందర్భంగా ప్రొఫెసర్ రవికుమార్ మాట్లాడుతూ.. రాయల్ సొసైటీ ఆఫ్ బయాలజీకి ఫెలోగా ఎన్నిక కావడం ఆనందంగా ఉందన్నారు.

ప్రజలకు అందుబాటులోకి తేవాలి



సీసీ రోడ్డు నిర్మాణ పనులపై అధికారులతో చర్చిస్తున్న కార్పొరేటర్ రోజాదేవి

ఆల్విన్‌కాలనీ: సీసీ రోడ్డు నిర్మాణాలను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కార్పొరేటర్ రోజాదేవి రంగారావు అన్నారు. వివేకానందనగర్ డివిజన్, ఈనాడు కాలనీలో మంజూరైన సీసీ రోడ్లను అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈనాడు కాలనీ, హనుమాన్ నగర్‌లో సీసీ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ ఆశ, హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజర్ ప్రియాంక, స్థానిక నాయకులు విఠల్, నరసింహ, ఎర్రన్న, శ్రీను, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

దశల వారీగా అభివృద్ధి పనులు

కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు



అధికారులు, కాలనీ వాసులతో చర్చిస్తున్న కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు

ఆల్విన్‌కాలనీ: ఆయా డివిజన్‌లలో దశల వారీగా అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు అన్నారు. హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని భాగ్యనగర్ కాలనీ ఫేజ్ 1లో జీహెచ్ఎంసీ అధికారులు, కాలనీ వాసులతో కలిసి మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అసంపూర్తి పనులను త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తామన్నారు. అదే విధంగా కాలనీల అభివృద్ధికి కృషి చేస్తానని, కాలనీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు డ్రైనేజీ, రోడ్లు, మంచినీరు, వీధి దీపాలు, ఎలక్ట్రికల్, శానిటేషన్, ట్రాఫిక్ సంబంధిత సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో డీఈ రమేష్, ఏఈ రాజీవ్, మేనేజర్ ప్రశాంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, ఎస్ఆర్‌పీ సత్యనారాయణ, హార్టికల్చర్ దాసు, డ్రైనేజీ సూపర్‌వైజర్ ఓం ప్రకాష్, ఎలక్ట్రికల్ లైన్‌మెన్ వెంకటేష్, ఎస్ఎఫ్ఏ రమణ, ఎంటమాలజీ మురళి, కాలనీ వాసులు శ్రీనివాస దాసు, సైదేశ్వర్‌రావు, రామలింగేశ్వర రావు, విలియమ్స్, ఆంజనేయులు, ప్రసాదరావు, శ్రీనివాస్, చంద్రమౌళి, ప్రసాద్, కృష్ణకుమారి, జ్యోతి, ఉమారాణి, నాయకులు కుమారస్వామి, నిరంజన్ గౌడ్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీ అభివృద్ధికి ఎల్లవేళలా సహకారం



ఎమ్మెల్యే గాంధీతో వాంబేకాలనీ వాసులు

ఆల్విన్‌కాలనీ: కాలనీ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని వాంబే కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు మంగళవారం ఎమ్మెల్యేను ఆయన నివాసంలో కలిశారు. నూతన కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే సన్మానించారు. నూతన అధ్యక్షుడు కమ్మరి మురళి, జాయింట్ సెక్రటరీ శ్యామలరావు, ఉపాధ్యక్షులు ఎత్తిరి శ్రీను, మౌనిక, సాయి, రాఖేష్, వేణుగోపాల్, యాదగిరి, కరుణాకర్, శ్రీశైలం, కాలనీ వాసులు పాల్గొన్నారు.

శంకరమంచి రఘుశర్మకు సన్మానం



శంకరమంచి రఘుశర్మను సత్కరిస్తున్న దృశ్యం

దిల్‌సుఖ్‌నగర్: అమెరికాలో శ్రీసాయి దత్తపీఠం వ్యవస్థాపకులు, శంకరమంచి రఘు శర్మ హిందూ ధర్మ రక్షణ కోసం కృషి చేస్తున్నారని శృంగేరి ఆస్థాన పౌరాణికుడు డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి వెల్లడించారు. దర్శనం ఆధ్యాత్మిక వార్తా మాసపత్రిక సంపాదకులు మరుమాముల వెంకటరమణ శర్మ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్‌కేపురంలోని వాసవి కాలనీలోని అష్టలక్ష్మి దేవాలయంలో బ్రహ్మశ్రీ శంకరమంచి రఘుశర్మను సత్కారించారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. శంకరమంచి రఘు శర్మ అమెరికాలో సనాతన ధర్మాన్ని పరివ్యాప్తంచేస్తూ, తెలుగు వారికి ఉపాధి, వసతి, ధార్మిక సేవ చేస్తూ గౌరవ ప్రతిష్ఠలు పొందుతున్నారన్నారు. వెంకట రమణ శర్మ మాట్లాడుతూ.. శంకరమంచి రఘు శర్మ అమెరికాలో శివ విష్ణు దేవాలయాల సముదాయాన్ని నిర్మించి అమెరికాలో హిందువులందరి ఏకతాటిపై తెచ్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో దత్తాత్రేయశర్మ, అష్టలక్ష్మి దేవాలయం చైర్మన్ సోమా సురేష్, ఫౌండర్ చైర్మన్ చంద్రశేఖర్ గుప్తా, కార్యదర్శి జగన్, ప్రత్యంగిరా దేవాలయ సెక్రెటరీ మునిపల్లె శ్రీనివాస్, వేద పండితులు కాసుల చంద్రశేఖర్ శర్మ, కాసుల రాధాకృష్ణ శర్మ, కొడకండ్ల రాధాకృష్ణ శర్మ పాల్గొన్నారు.

అవయవ దానం చేసి ప్రాణదాతగా నిలవాలి



ర్యాలీలో పాల్గొన్న అన్నెం కోటిరెడ్డి, విద్యార్థులు

మోతీనగర్: అత్యవసర సమయాల్లో అవయవదానం చేసి ప్రాణదాతగా నిలవాలని లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ పర్యావరణ కమిటీ చైర్మన్ అన్నెం కోటి రెడ్డి అన్నారు. మంగళవారం అవయవదాన దినోత్సవం సందర్భంగా మూసాపేట డివిజన్ అవంతినగర్ కాలనీలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సనత్‌నగర్ శాఖ ఆధ్వర్యంలో అవయవదానంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కోటిరెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మరణించిన తర్వాత మన అవయవాలైన కిడ్నీ, లివర్, గుండెతో పాటు, ఇతర అవయవాలు దానం చేస్తే అవసరం ఉన్నవారు సజీవంగా బ్రతుకుతారన్నారు. వయస్సుతో పని లేకుండా అవయవదానం చేయవచ్చని సూచించారు.

అర్హులైన మత్స్యకారులకు షాపులు కేటాయిస్తాం

- కాంగ్రెస్ నియోకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్



ఫిష్ మార్కెట్‌లో షాపుల వివరాలు తెలుసుకుంటున్న బండి రమేష్

కూకట్‌పల్లి: గతంలో మత్స్యకారులకు దుకాణాల కేటాయింపుల పేరుతో అనర్హులకు కేటాయించారని, వాటిని రద్దు చేసి అర్హులైన మత్స్యకారులకు దుకాణాలను కేటాయిస్తామని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. కేపీహెచ్‌బీ కాలనీలోని ఫిష్ మార్కెట్లో అక్రమ దందా నడుస్తుందని స్థానికుల ఫిర్యాదుతో మంగళవారం స్థానిక నాయకులతో కలిసి మార్కెట్‌ను పరిశీలించారు. ప్రతి షాపునకు వెళ్లి వారి వివరాలు తెలుసుకున్నారు. సగం మంది కంటే ఎక్కువ మంది షాపులు ఎలాట్ కాని వారే ఉన్నారని, రాజేష్ రాయ్ అనే బయటి వ్యక్తి నాలుగు షాపుల అద్దెలు బయట నుంచి వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమదందాను నివారిస్తామన్నారు. అనంతరం కాలనీలో ప్రధాన రహదారి పక్కన ఇళ్ల మధ్యన కొనసాగుతున్న మద్యం దుకాణాన్ని పరిశీలించారు. మొత్తం రహదారిని మూసివేసి మద్యం దుకాణాన్ని నిర్వహించడంపై అధికారులకు ఫిర్యాదు చేశారు. అనంతరం వందల ఎకరాల్లో విస్తరించి ఉన్న గోపాల్‌నగర్ పార్కు స్థలాన్ని పరిశీలించారు. మొదటి, రెండవ లే అవుట్, ఫైనల్ లే అవుట్ అంటూ కనీసం ఒక్క పార్కు కూడా లేకుండా భూబకాసురులు మొత్తం మింగేశారన్నారు. మున్సిపల్ అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కొప్పిశెట్టి దినేష్, గంధం రాజు, శివ చౌదరి, ఫణికుమార్, అరవింద్ రెడ్డి, సంజీవ, అప్పారావు, రజిత, రేష్మ, వనజ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.